మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :27 | శుక్రవారం ,27 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేటిమాట



"ఏదైనా పని సాధ్యమయ్యేంత వరకు అసాధ్యంగానే అనిపిస్తుంది'

- నెల్సన్ మండేలా

# బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్.. బెయిల్



హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

బీఆర్ఎస్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో నమోదైన కేసులో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ తలుపులు తెరవలేదు. విషయం తెలుసుకొని బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి భారీగా చేరుకున్నారు. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విధుల అడ్డగింతపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా మరికొంత మందిపై గతంలో కేసు నమోదైంది. కేసు దర్యాప్తు అధికారిగా మాసబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. తనకు నోటీసులు ఇవ్వలేదని, ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకపోయినా అక్రమంగా తనను అరెస్ట్ చేస్తున్నారని ఎర్రోళ్ల ఆరోపించారు.

2లో

## హామీలు తప్పించుకునేందుకే
# 'రేవంత్' డైవర్ట్ పాలిటిక్స్



హైదరాబాద్ ,26డిసెంబర్ (క్రాంతిన్యూస్):

కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావించిన ప్రతీసారి ప్రభుత్వం ఏదో పథకాన్ని తెరమీదకు తెస్తోంది. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు రేవంత్ సర్కారు ప్రకటించింది. అయితే మిగతా పథకాల అమలులో జాప్యం కావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులే కారణమంటూ ఆ పార్టీని ప్రజల్లో బలహీన పరిచేలా కేబినెట్ ముక్తకంఠంతో పదేపదే పేర్కొంది.

2లో



5లో

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

# బీజేపీకి విరాళాల పంట

- ఒక్క ఏడాదిలో 2,244 కోట్లు ఖాతాలో జమ
- పాపం కాంగ్రెస్ !



2లో

న్యూ ఢిల్లీ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

గెలిచే పార్టీకి, అధికారంలో ఉన్న పార్టీ అందరూ విరాళాలు ఇవ్వాలనకుంటారు. అందుకే బీజేపీకి పంట పండుతోంది. 2023-24లో ఆ పార్టీకీ రూ .2,244 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎన్నికల ఏడాది కావడంతో పెద్ద ఎత్తున విరాళాలు వచ్చాయి. అంతకు ముందు ఏడాది 2022-23లో రూ .700 కోట్లు మాత్రమే విరాళాలు వచ్చాయి. అంటే గత ఏడాదితో పోలిస్తే 2023-24లో బీజేపీ విరాళాలు 212 శాతం పెరిగాయి. ఎన్నికల కమిషన్ కు రాజకీయ పార్టీలు సమాచారాన్ని ప్రకటించాయి.

# బెనిఫిట్ షోలు లేవ్...

## టాలీవుడ్ పెద్దలకు మరోసారి తేల్చి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి సాధించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా రంగాలతో పాటు సినిమా పరిశ్రమకు కూడా ప్రజాప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు చిత్రసీమకు సంబంధించిన పలు అంశాలు చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డితో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు.

హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

టాలీవుడ్ ఇకపై బెనిఫిట్ షోల్ మీద ఆశలు వదులుకోవాల్సిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలుగు చిత్రసీమ పెద్దలు ఈ రోజు సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ భేటీలో బెనిఫిట్ షోల గురించి చర్చకు రాగా... తన వైఖరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సూటిగా స్పష్టంగా చెప్పారు.

**అసెంబ్లీలో మాటకు కట్టుబడి ఉన్నా...**

**శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదు!**

**- రేవంత్ రెడ్డి**

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి మరణం గురించి తెలంగాణ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. తమ ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడేది లేదని, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

టాలీవుడ్ ఇండస్ట్రీ పెద్దలతో జరిగిన భేటీలోనూ తన వైఖరి గురించి మరొక సారి సుస్పష్టంగా రేవంత్ రెడ్డి చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నట్లు ఆయన వివరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి మరణాన్ని తమ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని, అందువల్లే బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం లేదని, రేవతి మృతి బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

2లో



3లో

## రేవంత్ పర్యటన.. ముగ్గురి ప్రాణాలు తీసిన ప్లెక్సీలు



3లో

## బీసీలంటే లెక్క లేదా..? - కవిత

# గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు




2లో

హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల ఫలితాల విడుదలపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. దీంతో ఇంటర్వ్యూలకు లైన్ క్లియర్ అయ్యింది. రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చే వరకు ఇంటర్వ్యూలను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

# సీఎం రేవంత్‌ని మెగాస్టార్ లెక్క చేయడం లేదా?



3లో

హైదరాబాద్,26డిసెంబర్(క్రాంతి న్యూస్): తెలుగు చిత్ర సీమలో గత వారం రోజులుగా గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రధానంగా సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటన ప్రభావం టాలీవుడ్ పై తీవ్రంగా పడింది. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది.

# ఫామ్‌హౌస్‌లో ఉన్నా..ఆయనే భేష్..

## ప్రజల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర!



హైదరాబాద్,26డిసెంబర్(క్రాంతి న్యూస్ ):

కేసీఆర్.. ఇది పేరు మాత్రమే కాదు ఒక బ్రాండ్. తెలంగాణ ఉద్యమ సారథిగా దేశవ్యాప్తంగా కేసీఆర్‌కు గుర్తింపు ఉంది. స్వరాష్ట్ర సాధన కోసం జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలతో సత్సంబంధాలు నెరిపారు. రాష్ట్రం సిద్ధించాక పాలనలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.

3లో



3లో

## హైకోర్టు నిర్ణయంతో నిరాశ చెందొద్దు

- ఏనుగుల రాకేశ్ రెడ్డి విజ్ఞప్తి

# వరంగల్ ఎంజీఎంలో ప్రైవేట్ ల్యాబ్స్ దందా..!

వరంగల్ ఎంజీఎం వేదికగా ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు సరికొత్త దందాకు తెరలేపుతున్నారు. ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు. బ్లడ్ శాంపిల్స్ తీసుకుని టెస్టులకు తరలిస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందన్న లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**క్రాంతి న్యూస్ పరిశోధనాత్మక కథనం**

ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల నిరుపేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ల దందా జోరుగా నడుస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ల్యాబ్ సిబ్బంది తో పాటు కొంతమంది పెద్ద డాక్టర్ల సహకారంతో ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు.

ఎంజీఎంలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా ఉందని పేషెంట్లను మాయ మాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. అనంతరం వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్టులకు తరలిస్తున్నారు. ఎంజీఎంలో ఉచితంగా చేసే టెస్టులకు కూడా రూ.వెయ్యికి పైగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎంజీఎం డాక్టర్ల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



2లో



8లో

## నటుడు ఆదిత్య ఓం ఔదార్యం.. గిరిజన గ్రామానికి తాగునీరు

# వరంగల్ ఎంజీఎంలో ప్రైవేట్ ల్యాబ్స్ దందా..!

మొదటి పేజీ తరువాయి

కొన్నేళ్లుగా ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా సాగుతుండగా, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రైవేటు సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## టెస్టుకు వెయ్యికిపైగా వసూలు..

ఎంజీఎం ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసేందుకు ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఆయా ల్యాబ్ ల్లో అప్పుడప్పుడు కెమికల్స్ కొరత ఏర్పడి వివిధ టెస్టులకు అంతరాయం ఏర్పడుతోంది. అంతేగాకుండా ఎంజీఎంకు వచ్చే రోగుల తాకిడి దృష్ట్యా అప్పటికప్పుడు రిపోర్టులు అందించడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతుంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ల్యాబుల నిర్వాహకులు ఎంజీఎంలోకి ఎంటరై దందా మొదలు పెడుతున్నారు.

ఎంజీఎం హాస్పిటల్ ముందున్న ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది అన్ని వార్డుల్లో కలియ తిరిగి, ఎవరికైనా టెస్టులు అవసరమేమో కనుక్కుంటున్నారు. అనంతరం వారిని నెమ్మదిగా మాటల్లో పెట్టి ప్రైవేటు ల్యాబుల్లో టెస్టులు చేయించి, వెంటనే రిపోర్టులు కూడా తెచ్చి ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దీంతో చేసేదేమీ లేక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులు వారికి శాంపిల్స్ ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారు.

డాక్టర్లు రాసిన ఏ చిన్న టెస్టు చేసేందుకైనా ప్రైవేటు ల్యాబుల సిబ్బంది రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా వసూలు చేస్తారని, అక్కడి డాక్టర్లకు నెలవారీగా మామూళ్లు ఇచ్చి ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పట్టించుకోని అధికారులు

ఎంజీఎం ఆస్పత్రిలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టు సరిగా రాదని ప్రైవేట్ లో చేయించుకోమని పేషెంట్లకు కొంతమంది వైద్యులే ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతోనే పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్ ల సిబ్బందికి శాంపిల్స్ ఇస్తున్నట్లు సమాచారం.

వాస్తవానికి గతం నుంచే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఇష్టారీతిన సాగుతోంది. ఈ విషయంపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప ఎంజీఎం ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉచిత వైద్యం కోసం ఎంజీఎం కు వస్తున్న నిరుపేదలకు ప్రైవేటు ల్యాబ్ల వ్యవహారంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతుండగా.. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు ల్యాబుల దందాకు అడ్డుకట్ట వేయాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

ఎంజీఎంలో ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి ఎంజీఎం ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో.. లేదా ఎప్పటిలాగే ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులకే వత్తాసు పలుకుతారో చూడాలి.

# బెనిఫిట్ షోలు ల్లేవ్...

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

రేవంత్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ... "ఇండస్ట్రీతోనే మేం ఉన్నామని ప్రభుత్వం తరపున భరోసా ఇస్తున్నాను. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను సెలబ్రెటీలు ప్రమోట్ చేయడంతో పాటు డ్రగ్ క్యాంపెయిన్, మహిళా భద్రత అంశాల విషయంలో చొరవ చూపించాలి. ఇన్వెస్ట్మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. బౌన్సర్స్ విషయంలో మేం ఇకమీదట సీరియస్ గా ఉంటాం. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే" అని చెప్పారు.

## ప్రభుత్వం మీద చిత్రసీమకు నమ్మకం ఉంది - సురేష్ బాబు

రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం మీద తమకు నమ్మకం ఉందని అగ్ర నిర్మాతలలో ఒకరైన దగ్గుబాటి సురేష్ బాబు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "హైదరాబాద్ సిటీని ఇంటర్నేషనల్ ఫిలిం డెస్టినేషన్ చేయాలనేవి మా కల. ఆ రోజుల్లో ప్రభుత్వ సాయంతోనే చెన్నై నుంచి హైదరాబాద్ నగరానికి టాలీవుడ్ ఇండస్ట్రీ వచ్చింది. ఇప్పుడు నెట్ ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్ గా ఉండాలని మేం కోరుకుంటున్నాం" అని ఆయన చెప్పారు.

## చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించాలి - రాఘవేంద్రరావు

ముఖ్యమంత్రులు అందరూ చిత్రసీమను భాగాన్ని చూసుకున్నారని, ఈ ప్రభుత్వం సైతం మమ్మల్ని బాగా చూసుకుంటుందని దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "చంద్రబాబు హయాంలో హైదరాబాద్ వేదికగా చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇప్పుడు కూడా నిర్వహించాలని కోరుతున్నాను" అని అన్నారు. యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ ఉండాలని నాగార్జున పేర్కొన్నారు. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్‌లు ఇస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలనేది తమ కోరిక అని నాగార్జున అన్నారు.

ప్రభుత్వానికి చిన్న చిన్న విషయాలు పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సంధ్య థియేటర్ ఘటన తమను కూడా బాధించిందని మురళీ మోహన్ అన్నారు.

## మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు..

తెలుగు సినిమా పరిశ్రమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని సీఎం గుర్తుచేశారు. పరిశ్రమ పురోభివృద్ధికి, ఒక సానుకూల వాతావరణం ఏర్పాటుకు సినీ పరిశ్రమ వైపు నుంచి కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఇండస్ట్రీ ప్రముఖులకు సూచించారు.

## ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ క్రియేట్ చేయాలి..

పరిశ్రమ బాగుండాలని కోరుకుంటున్నాం. తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. సినీ రంగానికి హైదరాబాద్ ఒక కేంద్ర బిందువుగా ఉండేలా హాలీవుడ్, బాలీవుడ్ సైతం హైదరాబాద్ వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. హైదరాబాద్‌లో పెద్ద సదస్సు నిర్వహించి ఇతర సినిమా పరిశ్రమలను ఆకట్టునే ప్రయత్నం చేస్తున్నాం. ముంబైలో వాతావరణం కారణంగా బాలీవుడ్ అక్కడ స్థిరపడిందన్నారు.

దేశంలోని కాస్మోపాలిటన్ సిటీల్లో సినిమా పరిశ్రమ ఎదుగుదలకు హైదరాబాద్ బెస్ట్ సిటీ అని సీఎం పేర్కొన్నారు.తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ పేరుతో అవార్డును ఏర్పాటు చేశామని.. ప్రభుత్వం, సినిమా పరిశ్రమకు అనుసంధాన కర్తగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించామన్నారు.

## ఆ వారసత్వాన్ని కొనసాగిస్తాం..

తెలంగాణలో ఎక్కడైనా షూటింగ్ చేసుకుని హైదరాబాద్‌కు రెండు గంటల్లో రావొచ్చు. తెలంగాణలోని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయండి. పరిశ్రమను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం. గంజాయి, డ్రగ్స్‌తోపాటు సామాజిక అంశాలపైన సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి. గతంలో సినిమా పరిశ్రమకు ఏది చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. సినిమా స్టూడియోలకు స్థలాలు, నిర్మాణాలు, నివాస స్థలాలు, ఫిల్మ్ నగర్, చిత్రపురి కాలనీ, కార్మికులకు ఇండ్లు, ఇతర సౌకర్యాలు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఇచ్చాయని.. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సినిమా పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశమని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. నాకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు లేవు. తెలుగు సినిమా పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అన్ని భాషల సినిమాల నిర్మాణానికి అంతా కలిసి అభివృద్ధి చేద్దాం. మా ప్రభుత్వం సినిమా పరిశ్రమకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినిమా పరిశ్రమ కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా , డీజీపీ జితేందర్, సినీ రంగానికి చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు పాల్గొన్నారు.సినీ పరిశ్రమ నుంచి సురేష్ బాబు, కేఎల్ నారాయణ, మురళీమోహన్, కే.రాఘవేందర్ రావు, కొరటాల శివ, వెంకటేశ్, నాగార్జున , అల్లు అరవింద్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోపాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

# బీజేపీకి విరాళాల పంట

న్యూ ఢిల్లీ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

మొదటి పేజీ తరువాయి

## బీజేపీకి రెండొందల శాతం పెరిగిన విరాళాలు

కాంగ్రెస్ పార్టీకి 2022-23లో రూ.79.9 కోట్లు రాగా గత ఆర్థిక సంవత్సరంలో మాత్రం పెరిగాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ రూ.288.9 కోట్లు విరాళాలు పొందింది. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ గణనీయమైన విరాళాలు ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా వచ్చాయి. ఈ ట్రస్టు నుంచి బీజేపీకి రూ.723.6 కోట్లు రాగా, కాంగ్రెస్ కు రూ.156.4 కోట్లు విరాళంగా ఇచ్చారు. మొత్తం విరాళాల్లో మూడింట ఒక వంతు బీజేపీకి దక్కాయి. కాంగ్రెస్ కు వచ్చిన విరాళాల్లో సగానికిపైగా ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారానే వచ్చాయి.

## కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్‌కు అందింతే రెట్టింపు

2022-23లో ట్రస్ట్ ప్రధాన దాతల్లో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఆర్సెలర్ మిట్టల్, భారతీ ఎయిర్టెల్ వంటి వారు ఉన్నారు.ఎన్నికల ఏడాదిలో ఎవరు ఎక్కువగా ఇచ్చారో ఇంకా బయటకు రాలేదు. ప్రాంతీయ పార్టీలు కూడా తమ 2023-24 నివేదికల్లో ఎలక్టోరల్ బాండ్లు, ఇతర మార్గాల ద్వారా విరాళాలను ప్రకటించాయి. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తెలంగాణ కు చెందిన భారత రాష్ట్ర సమితి అత్యధికంగా రూ.495.5 కోట్లు పొందింది. ఇది కాంగ్రెస్ పార్టీకి అందిన విరాళాల కన్నాచాలా ఎక్కువ. డీఎంకే రూ.60 కోట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ రూ.121.5 కోట్లు విరాళాలను పొందింది.

## ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ ఇకపై అమల్లో లేకపోవడంతో రాజకీయ పార్టీలు నిధుల కోసం ప్రత్యక్ష విరాళాలు, ఎలక్టోరల్ ట్రస్టులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఎలక్టోరల్ బాండ్ల స్కీమును సుప్రీంకోర్టు చట్ట విరుద్ధంగా ప్రకటించింది కానీ ఇప్పటి వరకూ ఆ బాండ్ల ద్వారా ఇచ్చిన మొత్తాన్ని అక్రమం అని ప్రకటించలేదు. అందుకే ఆ స్కీమ్ రద్దయింది. ఇప్పుడు ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా విరాళాలను ప్రకటిస్తున్నారు.

# గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

జీవో 29ను రద్దు చేయాలని గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు ముందు నుంచి అభ్యర్థులు ఆందోళన చేశారు. ఈ వివాదం సుప్రీం కోర్టును కూడా చేరింది. పరీక్షల్ని వాయిదా వేయడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. దీంతో పరీక్షలు యథావిధిగా కొనసాగాయి. జీవో 55 ప్రకారమే అభ్యర్థుల ఎంపిక ఉండాలని, జీవో 29తో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతోందని... ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ . పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ కు మరికొన్ని పోస్టులను జత చేసింది. మొత్తం 563 పోస్టులకు 2024 ఫిబ్రవరి 19న ప్రకటన జారీ చేసింది. 4,03,645 మంది అప్లికేషన్లు చేసుకోగా జూన్ 9న ప్రిలిమినరీ ఎగ్జామ్ జరిగింది. మెయిన్స్ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో 21,093 మంది మెయిన్స్ పేపర్లు రాశారు. వీరి ధ్రువపత్రాలను పరిశీలించి తుది ఫలితాలను ప్రకటించనున్నారు. 2025 మార్చి-ఏప్రిల్‌లోగా ఉద్యోగ నియామకాలు భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలపై టీజీపీఎస్సీ ఫోకస్ పెట్టింది. ఇటీవల మెయిన్స్ పరీక్షలు పూర్తి కాగా జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించింది. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం పూర్తి కాగాం మెరిట్ జాబితాను సిద్ధం చేయనుంది. ఒక్క పోస్టుకు ఇద్దరిని ఎంపిక చేసి వారి ధ్రువపత్రాలను పరిశీలించనుంది.

ఇదంతా కూడా పూర్తి చేసేందుకు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టనుంది. తుది ఫలితాలను ఫిబ్రవరి మాసంలో ప్రకటించాలని టీజీపీఎస్సీ యోచిస్తోంది. ఇందుకు ఫిబ్రవరి 20వ తేదీలోపే ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సమయం దాటినా ఆ తర్వాతి నెలలోనైనా ఫలితాలు రావొచ్చు.

# బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్.. బెయిల్

హైదరాబాద్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):



## నాపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వంపై ధర్మం గెలిచింది : ఎర్రోళ్ల శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కోర్టు బయట ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. నాపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వంపై ధర్మం గెలిచింది. అధర్మం ఓడింది. కోర్టు నిబంధనలు తప్పకుండా పాటిస్తాను. నాకు అండగా నిలిచిన కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు గులాబీ పార్టీ శ్రేణులందరికీ కృతజ్ఞతలు. క్షణం, క్షణం ఈ కేసు వ్యవహారాలను పరిశీలిస్తూ, బెయిల్ కోసం కృషి చేసిన బీఆర్ఎస్ లీగల్ టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం మధ్యాహ్నం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. ఇరువైపులా వాదనలు విన్న అనంతరం శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. రూ. 5 వేల పూచీకత్తు, ఇద్దరి ష్యూరిటీలతో బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇరువైపులా వాదనలు విన్న అనంతరం శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. రూ. 5 వేల పూచీకత్తు, ఇద్దరి ష్యూరిటీలతో బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు నాంపల్లి కోర్టులో ఇవాళ మధ్యాహ్నం హాజరుపరిచిన సంగతి తెలిసిందే. పోలీసుల విధులను అడ్డుకున్నారని శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే శ్రీనివాస్‌ను మూడు సార్లు విచారణకు పిలిచామని, విచారణకు రాకపోవడంతోనే గురువారం ఉదయం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేపీ వివేకానంద, బండారి లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, క్రాంతి, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి మాసబ్‌ట్యాంక్ పోలీసు స్టేషన్‌లోనే ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి పరామర్శించారు. శ్రీనివాస్‌ను కోర్టుకు తరలించే క్రమంలో పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

## ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదు: హరీశ్‌రావు

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు.

ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## ఎమర్జెన్సీని ఏడో గ్యారెంటీగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి: కేటీఆర్

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# హామీలు తప్పించుకునేందుకే 'రేవంత్' డైవర్ట్ పాలిటిక్స్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):

పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించింది. నిధుల లేమి సమస్య వెంటాడుతున్నా అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేస్తోంది. తక్కువ నిధులు అవసరమైన రూ.500లకే సిలిండర్, గృహ విద్యుత్ స్కీం అమలుపై తొలుత దృష్టి సారించింది. ఇక రైతులకు సంబంధించి రుణమాఫీకి భారీ మొత్తం అవసరం కావడంతో ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామని స్వయంగా సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేసినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందకపోవడం గమనార్హం. నిబంధనల కారణంగా చాలా మంది సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారే విమర్శలున్నాయి. ఈ క్రమంలో ప్రజల నుంచి వ్యతిరేకత కనిపించకుండా ప్రభుత్వం తరచూ పలు అంశాలను తెరపైకి తెస్తోంది. మూసీ ప్రక్షాళన, హైడ్రా, నిన్నమొన్నటి అల్లు అర్జున్ అరెస్టు.. రాబోయే రోజుల్లో కేటీఆర్ అరెస్టు వంటి అంశాలను ప్రభుత్వ పెద్దలు తమకు అనుకూలంగా పదేపదే ప్రస్తావించడం డైవర్ట్ పాలిటిక్స్‌గా గోచరిస్తోంది.ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లో కేసీఆర్ ప్రస్తుతం వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారు. పార్టీ బాధ్యతలన్నీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు తమ భుజస్కందాలపై వేసుకున్నారు. ఇందులో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆది నుంచి నిప్పులు చెరిగేలా విమర్శలు చేస్తుండడం అధికార పార్టీకి మింగుడు పడడం లేదు. ఈ క్రమంలో హస్తం పార్టీ ఆయనపై ఎదురుదాడికి దిగింది. తమ పార్టీ ప్రతినిధుల ద్వారా 'సమంత' ఎపిసోడ్‌ను తెరపైకి తేవడం, అలాగే పార్ములా-ఈ పై ఏసీబీ కేసు నమోదు వంటి డైవర్ట్ పాలిటిక్స్‌పై దృష్టి సారించింది. మరో కీలకమైన నేత హరీశ్‌రావుపై ఫోన్‌ట్యాపింగ్ అంశాన్ని తెరపైకి తెచ్చింది. అలాగే 'కాళేశ్వరం'పై జుడీషియల్ కమిషన్ వంటివి కూడా ఇందులో భాగమే అని తెలుస్తోంది

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com





# తెలంగాణ

# ఫామ్‌హౌస్‌లో ఉన్నా.. ఆయనే భేష్..

## ప్రజల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారు. ఇందుకు కారణాలు అనేకం. ముఖ్యంగా ఎంఎల్ఏలపై వ్యతిరేకత ఉండడం, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల మీద ప్రజలకు ఆశ పుట్టడం లాటి కారణాలతో గులాబీ పార్టీ ని ఓడించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అధికారంలోకి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయింది. దీంతో ఇటీవలే సంబరాలు కూడా చేసుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ ముద్ర చెరిపివేయాలని చూస్తోంది. ఈ క్రమంలో అనేక చర్యలు చేపడుతోంది. కేసీఆర్ ప్రారంభించిన పథకాలు నిలిపివేసింది, తెలంగాణ తల్లి విగ్రహానిన మార్చింది. తెలంగాణ పేరులో టీఎస్‌ను తొలగించి టీజీగా చేర్చింది. ఇంకా అనేక మార్పులకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. అయితే కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమతమయ్యాడు. ఏడాదిగా ఆయన బయటకు రావడం లేదు. కానీ, ప్రజలు మాత్రం ఇప్పటికీ కేసీఆర్‌ను మర్చిపోలేదు. కొన్ని సందర్భాల్లో కేసీఆర్ ఉంటే బాగుండు అని భావిస్తున్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలన, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందారు. ఇక ధనిక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ పాలన కారణంగానే ఆరు గ్యారంటీల అమలులో జాప్యం పగరుగుతోందని సీఎం కూడా ఆరోపించారు. అయితే ప్రజలు మాత్రం తెలంగాణను అభివృద్ధి చేసిన వ్యక్తిగా కేసీఆర్‌నే తలుచుకుంటున్నారు. రేవంత్ పాలనతో కేసీఆర్ పాలని పోల్చుకొని సారు ఉంటే బాగుండు అని అనుకుంటున్నారు. ముఖ్యంగా రైతులు రుణమాఫీ, రైతు బంధు విషయంలో దారుణంగా మోసపోయారు. ఇక బుస్సులు కట్టుకొని పోయి ఊరూరూ ప్రచారం చేసిన నిరుద్యోగ యువత అయితే అనవసరంగా కాంగ్రెస్ కి ప్రచారం చేశాం. కేసీఆర్ నయ్యం అని బాధపడుతున్నారు. ఏది ఏమైనా సారు సైలెంట్ అయినా, రేవంత్ కేసీఆర్ నిశాన చెరిపేస్తా అన్నా ప్రజల మదిలో మాత్రం కేసీఆర్ ముద్ర చెరిగిపోతాలేదు.

# రేవంత్ పర్యటన.. ముగ్గురి ప్రాణాలు తీసిన ఫ్లెక్సీలు



మెదక్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఫ్లెక్సీల కోసం వెళ్లి ప్రాణాలకు మీదకు తెచ్చుకున్నారు ఇద్దరు యువకులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఘన స్వాగతం పలికేందుకు అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈక్రమంలోనే దారి పొడువున పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు కాంగ్రెస్ శ్రేణులు. సీఎం టూర్ అయిపోగానే ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. ఈ క్రమంలోనే ఫ్లెక్సీల కోసం వెళ్లిన ఇద్దరు వ్యక్తులు మాత్రం ప్రాణాలు పోగొట్టుకున్నారు.

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ శివారులో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సీఎం టూరు పూర్తి కావడంతో ఫ్లెక్సీలు తొలగించే క్రమంలోనే అక్కెం నవీన్, పసువవుల ప్రసాద్ అనే వ్యక్తులు ప్రమాదానికి గురయ్యారు. రెండు పెద్ద ఫ్లెక్సీలను తీసుకోవడానికి రాత్రి పూట వెళ్లారు. అయితే ఆ ఫ్లెక్సీలు కరెంట్ తీగలకు తగిలి ఉండడంతో ఆ విషయాన్ని గమనించని ఆ ఇద్దరు ఫ్లెక్సీని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.

కాగా ఫ్లెక్సీ విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తులు తిరిగి రాకపోవడంతో వెళ్లి చూడగా, విగత జీవులుగా కనిపించారు. ఆ ఇద్దరి మృతితో ఆ రెండు కుటుంబాలు శోకసంద్రంలో మునిగి పోయారు. ఉదయం నుండి గ్రామంలో అందరితో కలిసి మెలిసి తిరిగిన నవీన్, ప్రసాద్ లు ఫ్లెక్సీ కోసం వెళ్లి హఠాత్తుగా మృతి చెందడంతో కిష్టాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇది ఇలా ఉండగా వీరి మృతి వార్తను తెలుసుకోని అక్కడికి పెద్ద ఎత్తున జనాలు తరలి వచ్చారు. అయితే ఓ వ్యక్తి మద్యం మత్తులో బైక్ నడుపుతూ అక్కడ వచ్చాడు. బైక్‌తో వేగంగా ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను డీ కొట్టి.. కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు విచారణ చేపట్టారు.

# సీఎం రేవంత్ ని మెగాస్టార్ లెక్క చేయడం లేదా?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ సమస్యకు చెక్ పెట్టాలనీ, టాలీవుడ్ సినీ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సిని ప్రముఖులు భేటీ కానున్నారు. అత్యంత కీలకమైన, ప్రాధాన్యతతో కూడిన ఈ సమావేశానికి మెగాస్టార్ చిరంజీవి హాజరుకాకపోవడంతో ఈ విషయం చర్చనీయంగా మారింది. ఇంతకీ చిరంజీవి రాకపోవడానికి కారణమేంటి?

ఈ తరుణంలో తెలుగు చిత్ర సీమలో నెలకొన్న సమస్యలపై సినీ ప్రముఖులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు కమాండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా సమావేశం అయ్యారు.

కానీ ఇక్కడ అందరి మదిలో వస్తున్న ప్రశ్న. ఇండస్ట్రీ పెద్దగా చెప్పుకుంటే చిరంజీవి ఈ బేటీ కి దూరంగా ఉండడం. అసలు చిరంజీవి ఎందుకు దూరంగా ఉన్నారు? చిరంజీవి కావాలని సీఎం భేటీకి డుమ్మా కొట్టారా? లేదా ఇతర కారణాలతో హాజరు కాలేకపోయారా ? అనేది చర్చనీయంగా మారింది. అలాగే గతంలో ఆంధ్ర ప్రదేశ్ లో అప్పటి సిఎం జగన్ కి వంగి వంగి దండాలు పెట్టె వీడియో వైరల్ అవడం పవన్ కళ్యాణ్ కి నచ్చలేదని అందుకే ఇప్పుడు పవన్ కళ్యాణ్ సూచన మెరుకే వెళ్లలేదని చర్చ నడుస్తుంది.

పైగా నిన్నటి నుండి చిరంజీవి పాత వీడియో ఒకటి వైరల్ అవుతుంది. అందులో కాంగ్రెస్ పార్టీలో నేనే సీనియర్ ఐ

మరో పక్క ఇండస్ట్రీ టాక్ ప్రకారం.. బిజెపి నుండి మెగాస్టార్ చిరంజీవిని రాజ్యసభకు పంపించే అవకాశం ఉందట, ఈ నేపథ్యంలోనే వ్యూహాత్మకంగా ఈ భేటీకి దూరంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అలాగే వ్యక్తిగత కారణాలవల్ల మెగాస్టార్ చిరంజీవి చెన్నై వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ అత్యంత సన్నిహితుల వివాహ వేడుకల్లో పాల్గొనడానికి కుటుంబ సమేతంగా వెళ్లినట్లు ఇండస్ట్రీ టాక్. ఈ నేపథ్యంలో చిరంజీవి కావాలనే ఈ భేటీకి దూరంగా ఉన్నాడని, అల్లు అర్జున్ కు అల్లు ఫ్యామిలీకి మద్దతుగా ఉండలేకపోతున్నారంటూ పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అలాగే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మెగా ఫ్యామిలీ అల్లు అర్జున్ కు సంఘీభావం తెలిపినప్పటికీ దీనిపై ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వకపోవడంతో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# బీసీలంటే లెక్క లేదా..? - కవిత



బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే బీజేపీకి లెక్కలేదా అని అడిగారు.

గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్ధతిచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నా బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు అవ్వడం బీజేపీ పార్టీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీసీ కులగణన విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే మనం అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు, రావులకోల్ ఎన్, తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు హకీంకారి సురేందర్, జికే జహంగీర్, జీకే పరమేశ్వర్, ఏ వెంకటేశ్వర్, జికే అఖిల బాయి పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను ఖండిస్తూ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ సరికాదు అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న శ్రీనివాస్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ పై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరు రాముకు ఘన సత్కారం.



ఖమ్మం,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఇటీవలే హైదరాబాద్ రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరు రామును రాష్ట్ర కమిటీ నుండి సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో తెలంగాణ భాష సంస్కృతి శాఖ వారు సహకారంతో పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది.తాను జానపద కళాకారుల సంఘానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఈ సత్కారం చేయడం జరిగింది అని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కె.వి.రమణాచారి , సారేపల్లి ఫౌండేషన్ అధినేత పారిశ్రామిక వ్యక్తి కొండలరావు , తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి అలేఖ్య, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగయ్య , అదేవిధంగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ కార్యక్రమాలు పాల్గొని సత్కరించడం జరిగిందని తెలియపరిచారు.

# హైకోర్టు నిర్ణయంతో నిరాశ చెందొద్దు

## - ఏనుగుల రాకేశ్ రెడ్డి విజ్ఞప్తి



గ్రూప్-1 పరీక్షపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు నిర్ణయంపై బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పందించారు. హైకోర్టు నిర్ణయంతో నిరాశ చెందొద్దని గ్రూప్-1 అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తున్నానని రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను కొట్టేయడం చాలా దురదృష్టకరం అని చెప్పారు. జీవో 29కు వ్యతిరేకంగా గ్రూప్-1 అభ్యర్థులు కొట్లాడడం సమర్థనీయమని అన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు పాటుపడాలి.. అది ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం సాధించడానికి అదొక్కటే ప్రధాన సాధనం అని చెప్పారు. హైకోర్టు నిర్ణయంతో ఇది ఇక్కడే ఆగిపోతోందని నేను అనుకోను. గ్రూప్-1 అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మీ కోసం పోరాడుతూనే ఉంటామని ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# మీ ఇంటి వాచీలో నా బొమ్మ ఉంది గుర్తు పట్టారా

**-నేను మీ పొంగులేటి శీనన్నను.**

**-అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనలో మహిళా కూలీలతో ముచ్చట.**

**-సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ.**




**అశ్వారావుపేట, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** ఏం అక్కాచెల్లమ్మలు బాగున్నారా, సొంత ఇళ్లున్నాయా మీకు ఇంతకీ నేనేవరో తెలుసా, మీ ఇంటి వాచీలో నా బొమ్మ ఉంది గుర్తు పట్టారా, అంటూ మహిళా కూలీలతో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాసేపు సరదాగా ముచ్చటించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనకు గురువారం వచ్చిన ఆయన అశ్వారావుపేట మండలంలో తన పర్యటనను ముగించుకుని ములకలపల్లి వెళ్తూ మార్గమధ్యలో శనగకాయలు శుభ్రపరుస్తున్న మహిళా కూలీలను చూసి ఆగారు. వారితో పై విధంగా కాసేపు సరదాగా సంభాషించారు. చేతికి గాజులు వేయించుకోమని చెప్పి కొంత నగదును అందించారు. అదేవిధంగా కొద్ది దూరం వెళ్ళాక మరొక ప్రాంతంలో ఆగి అక్కడ ఉన్న మహిళలతో మాట్లాడి సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని నచ్చినట్టు కట్టుకోమని హామీ ఇచ్చారు.

# తెలంగాణ స్టైల్ లో భోజనం ప్రియులకు చేపల పులుసు తో స్పెషల్



**ఖమ్మం, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** ఖమ్మం నగరంలో ఖానాపురం తాటి బెల్లం పక్కన ఆహా ఏమి రుచి అనే విధంగా మన ఖమ్మంలో తెలంగాణ చాపల పులుసు హోటల్ ప్రారంభించడం జరిగినది . రుచికరమైన చాపల పులుసు , రొయ్యల ఫ్రై,చికెన్ కర్రీ,వెజ్ అండ్ నాన్వెజ్ కర్రీతో భోజనం హోటల్ ప్రారంభించడం జరిగినది . తక్కువ ధరలో రుచికరమైన భోజన పదార్థాలు రండి రుచికరమైన భోజనాలు తినండి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహాసేన, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు పాల్గొని ప్రారంభించారు. ఈ ప్రోపరేటర్ టి కళ్యాణి, కే అశోక్, టి. దశరథ, కె.మోహన్, టీ.జోసెఫ్ నాయక్, ఏ.నరేష్, ఎం.శేషయ్య, ప్రవీణు, సాయి, అజయ్, శ్యామల తదితరులు పాల్గొన్నారు .

# త్వరిత గతిన ధాన్యాన్ని తరలించాలి



**తొర్రూర్, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లులకు తరలించాలని ఏఐకేఎస్ అనుబంధం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చింతలపల్లి, ఖానాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మూడు నెలలు అవుతున్నా అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఇంకా కోనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం ఉందన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరిత గతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

KR TV క్రాంతి


శుక్రవారం 27 డిసెంబర్ 2024

# పిచ్చి తుగ్లక్ చర్యల్లో జగన్ రెడ్డి మరో మైలురాయి దాటారు

- తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు
- ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే
- సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి
- పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యాడు
- జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది



విజయవాడ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు. యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021-2022 కి ఏపీ ఈ ఆర్ సి ఆమోదించిన ట్రూ అప్ చార్జెస్ రూ. 3,082 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే వేసి ప్రజల రక్తం తాగారని విమర్శించారు. తరువాత 2022-2023 కి ఏపీ ఇ ఆర్ సి ఆమోదించిన ట్రూ ఆఫ్ చార్జెస్ రూ. 6,073 కోట్లను, 2023-2024 కి ఏపీ ఈ ఆర్ సి ఆమోదించిన ట్రూ అప్ చార్జెస్ రూ. 9,412 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే ప్రజలపై విధించాల్సి ఉండగా... ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ఆమోదం తెలిపినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపు పై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రశ్నించారు.



# ఆంధ్ర

## వీఎం రంగా నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడుతున్నా..

### వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



విజయవాడ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): పేదలకు అండగా నిలిచేతత్వమే వంగవీటి మోహన రంగా కి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా వర్థంతిని పురస్కరించుకుని పాయకాపురంలోని ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1980 నుంచి 1989 మధ్య దాదాపు దశాబ్ద కాలంపాటు రంగా నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయన్నారు. పేద ప్రజలందరికీ పట్టాలివ్వాలన్న రంగా సంకల్పాన్ని.. గత జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ప్రధాని



విజయవాడ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): దేశవ్యాప్తంగా 2026-27 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఈమేరకు గురువారం ఢిల్లీ నుండి ఆయన దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి,2024న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (ఎన్ పి ఐ ఏ) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ఎస్ ఐ ఏలు)అమలు చేస్తాయని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్‌మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ఎస్ ఐ )గా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే? 2kW సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60% మరియు 2 నుండి 3kW సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% సబ్సిడీని అందిస్తుంది.సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.ప్రస్తుత బెంచ్‌మార్క్ ధరల ప్రకారం, దీని అర్థం 1kW సిస్టమ్‌కు రూ.30,000,2kW సిస్టమ్‌లకు రూ. 60,000 మరియు 3kW లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ.78,000 సబ్సిడీ లభిస్తుంది.

సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు?

- దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.
- సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఉండాలి.
- ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.
- సౌర ఫలకాల కోసం గృహస్థులు మరే ఇతర సబ్సిడీని పొంది ఉండకూడదు.

పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కోసం ఎలా దరఖాస్తు చేయాలి?

ముందుగా,ఆసక్తిగల వినియోగదారు జాతీయ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి .రాష్ట్రాన్ని మరియు విద్యుత్ పంపిణీ సంస్థను ఎంచుకోవడం ద్వారా ఇది జరగాలి.నేషనల్ పోర్టల్ తగిన సిస్టమ్ సైజులు,బెనిఫిట్స్ కాలిక్యులేటర్,వెండర్ రేటింగ్ మొదలైన సంబంధిత సమాచారాన్ని అందించడం ద్వారా గృహాలకు సహాయం చేస్తుంది.వినియోగదారులు తాము ఇన్‌స్టాల్ చేసుకోవాలనుకుంటున్న రూఫ్ టాప్ సోలార్ యూనిట్‌ను వెండర్‌ను ఎంచుకోవచ్చు. ఈవీడియో సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ హైదరాబాదు నుండి వర్చువల్ గా పాల్గొన్నారు.అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే,ఆర్థికశాఖ కార్యదర్శి జానకి,గనుల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలి

### - ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలి




విజయవాడ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ.గత సమ్మె కాలపు హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేస్తుంది.మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని.రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2 లక్షలు ఇవ్వాలని వారి కుటుంబం లో పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ పట్టణ జనాభా పెరిగిన నేపథ్యంలో కార్మికుల సంఖ్యను పెంచాలని.ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.కార్మికులు పెట్టుకునే విధానంలో కూడా ప్రస్తుతం పని చేస్తున్న కుటుంబాల నుండి కార్మికుల్ని తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో రిటైర్మెంట్ అయిన 5 మంది కార్మికులకు చిల్లీ గవ్వ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటివల కాలంలో జీతాలు ఎక్కువ కటింగ్ అవుతున్న నేపథ్యంలో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.యూనిఫాం ఇవ్వాలని,15 రోజులు శెలవు దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి అప్పారావు,సెక్రటరీ జి సురేష్,ఉపాధ్యక్షులు దేవుళ్ళు రమణ,రత్నరావు,జాయింట్ సెక్రటరీ లు లక్ష్మణ్,నాగేశ్వరరావు,మణికంఠ,సభ్యులు,శ్రీను రాజు నోజ్,శివరామకృష్ణ సూర్య,లక్ష్మీఅప్పలమ,నాగమణినూకరత్నం,సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం రూ.26.13 కోట్లు విడుదల

### మైనార్టీలను దగా చేసిన గత ప్రభుత్వం

### మైనార్టీల సంక్షేమానికి బృహత్తర ప్రణాళిక అమలు

### రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



విజయవాడ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ పథకం(పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలివిడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ మేరకు గురువారం అమరావతిలో నిధుల మంజూరు విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజెవీకే పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన వికాస్ పథకం కింద రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం వివిధ నిర్మాణాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.మైనారిటీల విద్యాభివృద్ధి కోసం బాల బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజీవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మళ్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచాయని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవీకే నిధులతో చేపట్టే నిర్మాణాలతో మైనార్టీల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు నెలకొల్పితే వేలాది మంది మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కేంద్ర నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు అందుకు తగ్గట్లుగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే పీఎంజెవీకే పథకానికి తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.13 కోట్లను విడుదల చేస్తూ ఈనెల 24వ తేదీన అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

## జగన్ కు ప్రజలే ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు

### జగన్ అసెంబ్లీ కి రాకపోవడం ప్రజాస్వామ్యం మీద దాడి లాంటిదే

### ముఖ్యమంత్రి చంద్రబాబును చూసే ధైర్యం లేక అసెంబ్లీ కి రావడం లేదు

### గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన వేదిక అసెంబ్లీ అని, ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసే ధైర్యం లేక పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీ కి రావడం లేదని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ విమర్శించారు. గురువారం రామవరప్పాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రజాదర్బార్ నిర్వహించడం హాస్యాస్పదమని ప్రజాదర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను జగన్ సొంత నిధులతో పరిష్కరిస్తారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే మైక్ ఇవ్వడం లేదంటూ అసత్యాలు చెబుతున్నారని, జగన్ కు మైక్ ఇవ్వరేమోనన్న ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ కి రాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని, శాసనసభను అవమానించడమే అన్నారు. 1994 లో కాంగ్రెస్ కు ప్రతిపక్ష హెూదా లేనప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు శాసనసభకు వచ్చారని గుర్తు చేశారు. శాసనమండలికి వైసీపీ సభ్యులు ఎందుకు వెళ్తున్నారని, రాజ్యసభ లో, లోక్ సభలో వైసీపీ కి ప్రధాన ప్రతిపక్ష హెూదా లేనప్పటికీ అక్కడికి ఎందుకు వెళ్తున్నారని యార్లగడ్డ నిలదీశారు. చంద్రబాబు కు ప్రతిపక్ష హెూదా తీసివేయడానికి అప్పటి ముఖ్యమంత్రి గా వున్నా జగన్ సర్వశక్తులు ఒడ్డారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. జగన్ తీరుతో వారి పార్టీ సభ్యులు కూడా బాధపడుతున్నారని కొత్తగా ఎమ్మెల్యే గా గెలుపొందిన వారు శాసనసభను చూస్తామా లేదా అని మదనపడుతున్నారని వ్యాఖ్యానించారు. బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇస్తే ప్రజలు తిరస్కరించారని, అందుకు ప్రజల ను నిందిస్తారా అని మండిపడ్డారు. 1955 నుండి ఇప్పటివరకు తక్కువ అభివృద్ధి జరిగింది జగన్ ప్రభుత్వంలో కదా అన్నారు. భాష పై కూడా దాడి చేసిన ప్రభుత్వం అని విమర్శించారు. 11 మంది శాసనసభ్యులు ఉంటే ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా ప్రజలే ఇవ్వలేదని యార్లగడ్డ వ్యాఖ్యానించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

న్యూ ఢిల్లీ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మాజీ ప్రధాని, కాంగ్రెస్ కురవృద్ధుడు మన్మోహన్ సింగ్(92) గురువారం ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో తుది శ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో ఆయన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మన్మోహన్ సింగ్ మృతికి ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖులందరూ నివాళులు అర్పించారు. భారతదేశానికి 14వ ప్రధానమంత్రిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా గుర్తింపు పొందారు. పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు. ఆ సమయంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఇక 2004లో నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేట్టారు. దాదాపు దశాబ్దం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. మే 22, 2004న ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సింగ్.. మే 26, 2014 వరకు వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో బాధ్యతలు చేపట్టారు. మొత్తం 3,656 రోజుల పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వానికి నాయకత్వం వహించి, అత్యధిక కాలం పనిచేసిన మూడో ప్రధానిగా నిలిచారు.

సెప్టెంబర్ 26, 1932న పశ్చిమ పంజాబ్‌లోని గాహ్ గ్రామంలో(ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) జన్మించిన మన్మోహన్ సింగ్.. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ చేశారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. సింగ్ ప్రభుత్వ సేవలో సుదీర్ఘమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 1971లో విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖకు ఆర్థిక సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1976 వరకు ఆ పదవిలో ఉన్నారు.

1976-1980 మధ్య మన్మోహన్ సింగ్ అనేక కీలక పదవులు చేపట్టారు. వీటిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ డైరెక్టర్‌గా, మనీలాలోని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి ప్రత్యామ్నాయ గవర్నర్, ఆల్టర్నేట్‌గా ఉన్నారు. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి గవర్నర్‌గా.. అలాగే ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగా.. అటామిక్ ఎనర్జీ కమిషన్, స్పేస్ కమిషన్ రెండింటిలోనూ సభ్యుడు(ఫైనాన్స్) గా కూడా పదవులు చేపట్టారు మన్మోహన్ సింగ్.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన
## పిన్నింటి అనిల్ రావు, బొంపెల్లి దేవేందర్ రావు



పర్వతగిరి, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు గురువారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామపంచాయతీ కరోబార్ తక్కళ్లపెల్లి వెంకటేశ్వర్ రావు తల్లి తక్కళ్లపెల్లి కాంతమ్మ పార్థు దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను ప్రగడాల సానుభూతి తెలిపినారు.అనంతరం పులి ఎల్ల గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.ఈ కార్యక్రమంలో గుండారపు అంజన్ రావు, మాసాని యాకూబ్ మండల మాజీ యూత్ ప్రెసిడెంట్, ఉడుతబోయిన కృష్ణ, మాసాని భాస్కర్, మంద రాజ్, తౌర్ర వెంకన్న, మాసాని బిక్షపతి, సట్ల వెంకటేష్, గంధం బాలరాజ్, పులి వెంకన్న, పులి రవీందర్, పులి నరేందర్, దాసరి లింగయ్య, పులి కృష్ణమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి
## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్



పర్వతగిరి, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 28 శనివారం రోజున జరిగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణం లాగా నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని శ్రీనివాస నాయక్ తెలిపారు. అదేవిధంగా పర్వతగిరి మండల కేంద్రంలో డిసెంబర్ 28 తేదీన 11:30 కు పార్టీ ఆవిర్భావ వేడుకలకు జరుగును కావున గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,బూత్ కన్వీనర్లు, సభ్యత్వ ఎన్ రోలర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను.

# బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
## వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్



పర్వతగిరి, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): గురువారం పర్వతగిరి మండలంలో భూతు కమిటీ ఎన్నికల సందర్భంగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ పాలుగోన్నారు. పట్టపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ గత ఎన్నికల్లో భాగంగా పర్వతగిరి గ్రామంలో భూతు కమిటీలు వేయడం జరుగుతుందని ప్రజలు, రైతులు, యువకులు అందరు నరేంద్ర మోడీ అమలు చేస్తున్న బీజేపీ విధానాలతో బీజేపీ వైపు నిలపడి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిపించారాని, మన వరంగల్ పార్లమెంట్ నుండి బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటువేసి రెండవ స్థానంలోకి ప్రజలు తీసుకొచ్చారని, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలుపు కోసం భూతు కమిటీలు వేయటం జరుగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 262 బూత్ అధ్యక్షుడిగా గొనె సంపత్ , 264 బూత్ అధ్యక్షుడిగా బోట్ల మధు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు, హరకవత్తు వినోద్ నాయక్, బిజెపి నాయకులు చీమల బిక్షపతి యాదవ్ రంగు కుమారస్వామి గౌడ్,, గూడేల్లి ప్రభాకర్, చల్ల రాజు, చిన్నపెల్లి వెంకన్న, చిర్ర సురేష్, సంకినేని సునీల్ కుమార్, కూరపాటి ఏకాంతం, కూరపాటి వీరస్వామి, బాసాని ఏకాంబరం, ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
## ట్రెంగా జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా



పర్వతగిరి, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని (కాప్రా) రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రెంగ జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని పరి రక్షిస్తుండగా ఆర్ఐపై దుండగులు దాడికి పాల్పడడం ఏయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# దశ దిన కార్యక్రమానికి హాజరైన
## పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్

పర్వతగిరి, 10 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):



పర్వతగిరి మండల కేంద్రం లో మంగళవారం పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్ కి,శే. వర్ధినేని ఇందిరమ్మ చౌటపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టపెల్లి చిన్న మాధవరావు అత్తమ్మ ఇటీవల మరణించారు. వారి దశ దిన కార్యక్రమం లో పాలుగొని చిత్ర పటానికి పూల మాలలతో శ్రద్ధాంజలి తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కరిమిళ్ల దుర్గరావు జనగాం లక్ష్మణ్, బొట్ల మధు, దబ్బేటా నరేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సంగెం,26డిసెంబర్(క్రాంతి న్యూస్): సంగెం మండలం తిమ్మాపురం గ్రామ శివారు ఎల్లూగ్ రంగంపేట గ్రామానికి చెందిన ఇమ్మడి కొమ్మాలు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే మృతుడు ఇమ్మడి కొమ్మాలు సైకిల్ మీద వెళుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని అక్కడి కక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# వేం నరేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన
## టీజీ ఆపెక్స్ బ్యాంకు చైర్మన్ రవీందర్ రావు




పర్వతగిరి, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర కో. ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నెని రవీందర్ రావు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు (ముఖ్యమంత్రి వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని నివాసంలో వారిని కలసి శుభాకాంక్షలు తెలియ జేసినారు. వీరి వెంట ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజారెడ్డి ఉన్నారు.

# ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్‌తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర







వరంగల్, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగురులోని కన్హా శాంతివనంలో బస చేసిన ఉప రాష్ట్రపతిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవా లక్ష్మణ్ లు మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఉపరాష్ట్రపతి దంపతులతో కలిసి శంషాబాద్ జిఎంఆర్ ఏరేనాలో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు టీ.జీ ఆర్య పణ్య-వెంకటశ్రీ నళిని లను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీష్ ధనఖర్ ధర్మపత్ని సుదేష్ ధనకర్ తో, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సన్నిహితులు, మరికల్ పోత సుధీర్ కుమార్, తదితరులు హాజరై అక్షింతలు వేసి నూతన వధూ వరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు అందజేశారు.

# నూతన మండల అభివృద్ధికి కృషి చేయాలి
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురెల్లి సతీష్



ఇనుగుర్తి,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఇనుగుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురెల్లి సతీష్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని,అదే విదంగా నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలం అభివృద్ధి తో పాటు, మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను త్వరగా ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి చొరవ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు వర్రీ కవిత, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ కొట్టం మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు, కోయ్యడి యాకాంతం, చిన్నాలకట్టయ్య,రావుల మల్లేశం, మామిడి జనార్ధన్, మీటు నాయక్, కొలిపాక నారాయణ, వల్లంల మురళి, సుధీర్, సలీం, అజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ తోటి [బిర్దు-గోండు] సేవా సంఘం జిల్లా కమిటీకి ఘన సన్మానం
## ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు



వరంగల్, 26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): రాష్ట్ర స్థాయి ఆదివాసీ తోటి (బిర్దు-గోండు) సంఘం నాయకులు ఆత్రం కమలమనోహర్ ముఖ్య అతిథిగా వరంగల్ పట్టణానికి విచ్చేసి ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం కమిటీని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జగిత్యాల జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ SC ST అట్రాసిటీ కమిటీ మెంబర్ కుర్సెంగ వేణు ఆధ్వర్యం లో ఆదివాసీ ఆత్మీయ కండువాలతో కమిటీ సభ్యులందరినీ సత్కరించి దశ దిశ నిర్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తోటి సంఘం నాయకులు షెడ్మాకి బిక్షపతి, ఆత్రం శోభన్ పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి (బిర్దు-గోండు) సేవా సంఘం అధ్యక్షులు గుర్రం, రఘు ప్రధాన కార్యదర్శి గుర్రం మధు, ఉపాధ్యక్షులు సోమ వెంకటస్వామి, గౌరవ సలహాదారులు గెడెం.రవీందర్, సోమ, సాంబయ్య BCP గౌరవ అధ్యక్షులు సోమ.సాంబయ్య (టీచర్) సహాయ కార్యదర్శులు షెడ్మాకి సదానందం, కోశాధికారి ఆకుల యాదగిరి ప్రచార కార్యదర్శి సోయం శరత్ బాబు, కార్యవర్గ సభ్యులు గెడెం కార్తీక్, ఆకుల కుమారస్వామి, పాల్గొన్నారు.

మన క్రాంతి KR TV



# ఆరోగ్య క్రాంతి



## రోజూ ఉదయాన్నే వీటిని తాగండి



హెల్త్ న్యూస్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): చాలా మంది తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఇంకా కొందరు పలు రకాల ఆహారాలను తింటుంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పలు డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉదయం ఈ డ్రింక్స్‌ను తీసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. రోజంతా కొవ్వు కరుగుతూనే ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇక ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగాల్సిన ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గ్రీన్ టీ..**

ఉదయం మీ రోజును గ్రీన్ టీతో ప్రారంభించండి. గ్రీన్ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాపులను తగ్గిస్తాయి. కణాలు నాశనం కాకుండా ఫ్రీ ర్యాడికల్స్ ను నాశణం చేస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఉదయం గ్రీన్ టీని సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతూనే ఉంటాయి. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఉదయం బద్దకంగా ఉందని అనుకునే వారు లేదా నీరసంగా ఉండే వారు గ్రీన్ టీని సేవిస్తుంటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అంత సులభంగా అలసట, నీరసం అనేవి రావు. కనుక ఉదయం గ్రీన్ టీని తాగాలి.

**దానిమ్మ రసం, పాలలో పసుపు..**

ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తోపాటు తీసుకోదగిన డ్రింక్స్‌లో దానిమ్మ రసం కూడా ఒకటి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపులను తగ్గిస్తాయి. బీపీని కంట్రోల్ చేస్తాయి. ఈ పండ్ల రసాన్ని సేవిస్తుంటే రక్త నాళాల్లోని అడ్డంకులు క్లియర్ అవుతాయి. అలాగే ఉదయాన్నే శరీరం తాజాగా ఉన్న అనుభూతి కలిగి యాక్టివ్‌గా మారుతారు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. అధిక బరువు తగ్గుతారు. అదేవిధంగా ఉదయం పాలలో పసుపు కలిపి కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దీన్ని రాత్రి పూట తాగుతారు. కానీ ఉదయం కూడా దీన్ని సేవించవచ్చు. పాలలో పసుపు కలిపి ఉదయం తాగితే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. వాపులు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా ఈ పాలు మనల్ని రక్షిస్తాయి.

**బీట్ రూట్ జ్యూస్, యాపిల్ సైడర్ వెనిగర్..**

బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. కానీ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో దీని జ్యూస్‌ను తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని కంట్రోల్ చేస్తాయి. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా రక్షిస్తుంది. అలాగే ఉదయం యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా తీసుకోవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఇలా తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ కంట్రోల్ అవుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అయితే రుచి కోసం తేనె కలిపి కూడా తాగవచ్చు. ఇలా పలు రకాల డ్రింక్స్‌ను మీరు ఉదయం తాగుతుంటే ఆరోగ్యంగా ఉంటారు. అధిక బరువు తగ్గుతారు.దీంతోపాటు ఆయుర్దాయం కూడా పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## రాత్రిపూట సోయాబీన్‌ను తింటే ఇన్ని లాభాలా..

హెల్త్ న్యూస్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. దీంతో మన శరీరానికి పోషకాలు సరిగ్గా లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటాం. అయితే అన్ని పోషకాలను అందించే ఆహారాలు చాలా తక్కువగానే ఉంటాయి. కానీ వాటిని చాలా మంది తినడం లేదు. అలాంటి ఆహారాల్లో సోయాబీన్స్ కూడా ఒకటి. సోయాబీన్స్ గురించి చాలా మందికి తెలుసు. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి ఇంకా తెలియదు. ఇవి వట్టి గింజలే అనుకుంటే పొరపాటు పడినట్లే. మన ఆరోగ్యానికి సోయాబీన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.



సోయాబీన్‌లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే సోయాబీన్‌ను రాత్రిపూట డిన్నర్‌లో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

**ఎముకల ఆరోగ్యానికి..**

సోయాబీన్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫోలేట్ ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. సోయాబీన్ లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. 100 గ్రాముల సోయాబీన్‌ను తింటే సుమారుగా 277 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. అలాగే వీటిల్లో ఐసోఫ్లేవోన్స్ అనే సమ్మేళనాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. వృద్ధాప్యంలోనూ ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటాయి.

**కండరాలకు..**

సోయాబీన్‌లో వృక్ష సంబంధ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. 100 గ్రాముల సోయాబీన్‌ను తింటే 36 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అందువల్ల మాంసాహారం తినలేని వారికి సోయాబీన్ చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. దీంతో ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. 100 గ్రాముల సోయాబీన్‌లో సుమారుగా 9.3 గ్రాముల మేర ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో మలబద్దకం ఉండదు. రోజూ సుఖ విరేచనం అవుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. అందువల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**హార్మోన్ సమస్యలకు..**

సోయాబీన్‌లో ఉండే ఐసోఫ్లేవోన్స్ ఈస్ట్రోజన్‌లా పనిచేస్తాయి. దీంతో మహిళలలో వచ్చే హార్మోన్ సమస్యలను తగ్గిస్తాయి. దీంతో నెల నెలా పీరియడ్స్ సక్రమంగా వస్తాయి. సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. వ్యాయామం చేసేవారు శక్తి కావాలనుకుంటే రోజూ సోయాబీన్‌ను తీసుకోవాలి. వీటిల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి కనుక వ్యాయామం అనంతరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. దీంతో కండరాలు చక్కని ఆకృతిని పొందుతాయి. చక్కని దేహాకృతి కావాలనుకునేవారు రోజూ జిమ్ చేస్తూ సోయాబీన్‌ను తీసుకోవచ్చు. దీంతో దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు. సోయాబీన్‌ను తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా సోయాబీన్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఫలితాలను పొందవచ్చు. అయితే వీటిని రాత్రి తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## చలిలో వెచ్చగా ఉండండి ఇలా

హెల్త్ న్యూస్,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): చలికాలం.. ఆరోగ్యానికి రోజుకో సవాల్ విసురుతుంది. ముఖ్యంగా, ఈ కాలంలో 'కీళ్ల నొప్పుల సమస్య' అధికం అవుతుంది. రక్తం గడ్డకట్టకున్నా.. ఈ చలికి శరీరం మాత్రం బిగుసుకుపోతుంది. నరాలు పట్టేసి.. నడవడం కూడా కష్టమైపోతుంది. కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ.. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా.. 'కీళ్ల'ను కాపాడుకోవచ్చు. నొప్పుల నుంచి ఉపశమనం పొందొచ్చు.

చలి వాతావరణం.. శరీరంలో ఉండే సైనోవియల్ ద్రవంపై ప్రభావం చూపుతుంది. కీళ్లు, ఎముకల మధ్య లూబ్రికెంట్‌లా పనిచేసే ఈ జిగట ద్రవం గట్టిపడటం వల్ల.. కీళ్లు, ఎముకల్లో భరించలేని నొప్పి వస్తుంది. అంతేకాకుండా, ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు.. శరీరంలో రక్త ప్రసరణ నెమ్మదిగా సాగుతుంది. ఫలితంగా.. కీళ్ల గట్టిపడి, కండరాల నొప్పులకు కారణమవుతుంది.

రోజూ వ్యాయామం శరీరం బద్ధకిస్తే.. కీళ్ల నొప్పులు నెత్తికెక్కి కూర్చుంటాయి. అందుకే, నిత్యం తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. ఉదయాన్నే ఓ గంట నడక.. మిమ్మల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. శరీరం బిగుసుకుపోతే.. చిన్నచిన్న వార్మప్స్ చేస్తే సరి. యోగాసనాల ద్వారా శరీరాన్ని ఫ్లెక్సిబుల్‌గా మార్చుకోవచ్చు. కొన్నిరకాల వర్కవుట్స్.. మీ కండరాల దృఢత్వాన్ని పెంచడంతోపాటు కీళ్ల నొప్పుల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి.

నీళ్లు తగ్గొద్దు ఎండకాలంలోనే కాదు.. చలికాలంలోనూ డీహైడ్రేషన్‌తో డీలా పడిపోతుంటారు. ఈకాలంలో మీకు తెలియకుండానే.. నీరు తాగడం తగ్గించేస్తారు. దాంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురై.. కీళ్లలో నొప్పి పెరుగుతుంది. అందుకే, రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు కచ్చితంగా తాగాలి. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి.

'డి' లేకుంటే డీలానే.. చలి ప్రభావంతో చాలామంది ఇంటికే పరిమితం అవుతారు. బయట తిరగడానికి ఇబ్బంది పడతారు. ఫలితంగా, శరీరానికి తగినంత సూర్యరశ్మి తగలక.. విటమిన్-డి లోపానికి గురవుతారు. ఎముకల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషించే విటమిన్- డి లోపిస్తే.. కీళ్ల నొప్పులు మరింత తీవ్రం అవుతాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే.. శరీరానికి నేరుగా సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. విటమిన్-డి అధికంగా లభించే సాల్మన్ చేపలు, గుడ్డు పచ్చసొన, పాలు, పాల ఉత్పత్తులు, ఖర్జూరం, పుట్టగొడుగులు లాంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.

వెచ్చ వెచ్చగా.. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం ద్వారా.. రక్త నాళాలు వ్యాకోచిస్తాయి. ఫలితంగా రక్త ప్రసరణ మెరుగుపడి, కండరాల నొప్పులు తగ్గుతాయి. ఇందుకోసం గోరువెచ్చని నీటితో స్నానం, హీటింగ్ ప్యాడ్స్, హీట్ ల్యాంప్స్ లాంటివాటిని ఆశ్రయించాలి. కీళ్లకు నేరుగా చలిగాలులు తగలకుండా.. స్వెటర్లు, చేతులకు గ్లౌవ్స్, కాళ్లకు సాక్స్‌లాంటివి వేసుకోవాలి

ఆహారమే దివ్యౌషధం.. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఎన్ని చిట్కాలు పాటించినా.. సరైన ఆహారం తీసుకున్నప్పుడే కీళ్ల సమస్యలు ఓ కొలిక్కి వస్తాయి. చలికాలంలో కీళ్ల నొప్పులు తగ్గాలన్నా.. రోజంతా హుషారుగా గడపాలన్నా.. ఆహారంలో సల్ఫర్, కాల్షియం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ రెండిటినీ తగిన మోతాదులో శరీరానికి అందిస్తే.. ఎముకలు దృఢంగా తయారవుతాయి. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. క్యాబేజీ, బచ్చలికూర, సిట్రస్ జాతిపండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తినాలి. ముఖ్యంగా, బరువును నియంత్రణలో ఉంచుకోవాలి.



# కొన్‌స్టాస్‌ను భుజంతో ఢీకొట్టిన ఘటనలో.. కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత




స్పోర్ట్స్ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగవ టెస్టులో.. యువ బ్యాటర్ సామ్ కొన్‌స్టాస్‌ను ..కోహ్లీ భుజంతో ఢీకొట్టాడు. క్రీజ్‌పై ఎదురెదురుగా నడుస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆ ఘటన పట్ల ఐసీసీ చర్యలు తీసుకున్నది. కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ పదవ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. పిచ్‌పై ఎదురెదురుగా వెళ్తున్న సమయంలో.. కొన్‌స్టాస్ భుజాన్ని కోహ్లీ తాకాడు. ఆ తర్వాత ఇద్దరూ ఒకర్ని ఒకరు తిరిగి చూసుకున్నారు. కొన్ని మాటలు అనుకున్నారు. మరో బ్యాటర్ ఖవాజా వచ్చి ఆ గొడవను కూల్ చేసే ప్రయత్నం చేశాడు.ఇద్దరు ప్లేయర్లతో చర్చించిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు.. కోహ్లీపై లెవల్ 1 అభియోగాన్ని నమోదు చేశారు. ఆ నేరం కింద అతనికి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించారు. కోహ్లీకి ఒక మ్యాచ్ నిషేధం విధించే అవకాశాలు ఉన్నట్లు తొలుత కొందరు మాజీ క్రికెటర్లు అంచనా వేశారు. లెవల్ 2 నేరం అయితే కోహ్లీ నాలుగు పాయింట్లు కోల్పోయేవాడు. దాని వల్ల అతను ఓ టెస్టు మ్యాచ్‌ను దూరం అయ్యే అవకాశాలు ఉండేవి. క్రికెట్‌లో ఎటువంటి భౌతికపరమైన దాడి .. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది. కోహ్లీ భుజం తాకిన ఘటనపై కొన్‌స్టాస్ స్పందించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడుతూ.. అతనేమీ కావాలని భుజాన్ని ఢీకొట్టలేదన్నాడు. అకస్మాత్తుగా కోహ్లీ తనవైపు దూసుకొచ్చాడని, క్రికెట్‌లో ఇదంతా జరుగుతుందన్నాడు. ఇద్దరమూ భావోద్వేగానికి లోనైట్లు చెప్పాడు. ఈ ఘటన జరిగిన సమయంలో కొన్‌స్టాస్ 27 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో అతను బుమ్రా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ కొట్టాడు.

# ఆస్ట్రేలియా 311/6.. 3 వికెట్లు తీసిన బుమ్రా




స్పోర్ట్స్ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు ఆస్ట్రేలియా ఆట ముగిసే సమయానికి 86 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 311 రన్స్ చేసింది. భారత బౌలర్లలో బుమ్రా మూడు వికెట్లు తీసుకోగా, ఆకాశ్, జడేజా, సుందర్ .. చెరో వికెట్ తీసుకున్నారు. తొలుత టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఎంచుకున్నది. 19 ఏళ్ల యువ బ్యాటర్ సామ్ కొన్‌స్టాస్ .. మెల్‌బోర్న్ టెస్టులో అరంగేట్రం చేశాడు. ఇండియన్ పేస్ బౌలర్లలను అతను ధీటుగా ఎదుర్కొన్నాడు. తొలి టెస్టులోనే అతను హాఫ్ సెంచరీ చేశాడు. 60 రన్స్ చేసి జడేజా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. తొలి వికెట్‌కు కొన్‌స్టాస్, ఖవాజా మధ్య 89 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది.తొలి రోజు ఆట ముగిసే సమయానికి స్టీవ్ స్మిత్ 68, ప్యాట్ కమ్మిన్స్ 8 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు. ఆసీస్ బ్యాటర్లలో మార్నస్ లబుషేన్ 72, ఉస్మాన్ ఖవాజా 57 రన్స్ చేశారు. మెల్‌బోర్న్ టెస్టుకు భారత జట్టు ఓ మార్పు చేసింది. గిల్‌ను పక్కన పెట్టేసి.. వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నది. టీనేజర్ కొన్‌స్టాస్ ఆడి తీరు అందర్నీ ఆకట్టుకున్నది. తొలి టెస్టు ఆడుతున్న అతను.. కేవలం 65 బంతుల్లో 60 రన్స్ చేశాడు. టాప్ నలుగురు బ్యాటర్లు హాఫ్ సెంచరీలు చేసినా.. ఎవరు కూడా సెంచరీ చేరుకోలేకపోయారు. సుమారు 88 వేల మంది ప్రేక్షకుల ముందు మొదటి రోజు తన అరంగేట్రంతో కొన్‌స్టాస్ అదరగొట్టాడు.

# కెప్టెన్సీ రానందుకు పశ్చాత్తాపమేమీ లేదు




స్పోర్ట్స్ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌కు ఇటీవలే వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ తనకు కెప్టెన్సీ దక్కలేదున్న పశ్చాత్తామపమేమీ లేదని అన్నాడు. అలాగే తాను ఘనమైన వీడ్కోలును కోరుకోలేదని, అలాంటి వాటికి తాను వ్యతిరేకమని తెలిపాడు. రిటైర్మెంట్ తర్వాత అశ్విన్ తన యూట్యూబ్ చానెల్‌లో మాట్లాడుతూ పై విధంగా స్పందించాడు.గ్రాండ్ సెండ్ ఆఫ్‌లు సూపర్ సెలబ్రిటీ సంస్కృతిలో భాగమని తాను భావిస్తానని, అలాంటి వాటికి తాను దూరంగా ఉంటానని అన్నాడు. తాను అంతర్జాతీయ క్రికెట్‌కు మాత్రమే వీడ్కోలు పలికానని క్రికెట్ గురించి మాట్లాడటం, కోచింగ్‌ను ఇష్టపడతానని అశ్విన్ తెలిపాడు. తన రిటైర్మెంట్‌కు ఎవరూ బాధ్యులు కాదని, ఎవరైనా ఉన్నా వాళ్ల గురించి తనకు తెలియదని చెప్పుకొచ్చాడు.

# తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు



స్పోర్ట్స్ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.కాగా, పీవీ సింధు - వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.


# మాపై ఎందుకీ వివక్ష?




స్పోర్ట్స్ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మను భాకర్ 'ఖేల్రత్న' వివాదం కొనసాగుతున్న వేళ పారా షూటర్, పారిస్ పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన షూటర్ హర్విందర్ సింగ్ సంచలన కామెంట్స్ చేశాడు. క్రీడా అవార్డుల విషయంలో తమపై వివక్ష ఎందుకని ప్రశ్నించాడు. టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు గెలిచినవారికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్రత్న అవార్డులు ఇచ్చినప్పుడు పారిస్‌లో బంగారు పతకాలు సాధించినవారికి ఎందుకివ్వరు? అంటూ అసహనం వ్యక్తం చేశాడు.అవే పోటీలు, అదే పతకం, అదే గౌరవం తెచ్చినప్పటికీ అవార్డు విషయంలో మాత్రం వివక్ష ఎందుకని 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చాడు. టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన అవని లేఖరా, సుమిత్ అంతిల్, ప్రమోద్ భగత్‌కు ఖేల్రత్న అవార్డులు వరించాయి.





# రూ.1700 కోట్లు.. 'బాహుబలి 2' రికార్డుకి దగ్గరైన 'పుష్ప 2 ది రూల్'




మూవీ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కేవలం బాలీవుడ్‌లోనే రూ.700 కోట్లకు పైగా రాబట్టిన ఈ చిత్రం హిందీలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును నమోదు చేసింది. ఈ చిత్రం కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్ల వసుళ్లను రాబట్టి రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

# పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు గురించి కొన్ని ఆసక్తికర విషయాలు..!



మూవీ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి నెట్టింట కొన్ని ఆసక్తికర విషయాలు రౌండప్ చేస్తున్నాయి.తాజా టాక్ ప్రకారం మచిలీ పట్నం పోర్ట్ ఫైట్‌తో పవన్ కల్యాణ్ గ్రాండ్ ఎంట్రీ ఉండబోతుందట. అంతేకాదు క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్. ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్.. ఇలా మూవీ లవర్స్‌ను ఊపిరాడకుండా చేసే గూస్‌బంప్స్ తెప్పించే ఎలిమెంట్స్ ఉండబోతున్నాయన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.క్లైమాక్స్ చివరలో 8 నిమిషాలపాటు వచ్చే సీక్వెన్స్ వీఎఫ్ఎక్స్ పార్ట్ కోసం ఏకంగా రూ.15 కోట్లు ఖర్చుపెడుతున్నారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే అని చెప్పొచ్చు.ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

# కార్తీక్ ఆర్యన్ భూల్ భూలైయా 3 వచ్చేస్తుంది.. ఓటీటీ ప్రీమియర్ డేట్ ఫిక్స్



మూవీ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): బాలీవుడ్ స్టార్ యాక్టర్ కార్తీక్ ఆర్యన్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం భూల్ భూలైయా–3 . ఈ హార్రర్ కామెడీ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌కు అనీశ్ బజ్మీ దర్శకత్వం వహించాడు. విద్యాబాలన్ ప్రధాన పాత్రల్లో నటించారు.ప్రపంచవ్యాప్తంగా నవంబర్1న గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ రికార్డు వసూళ్లు రాబట్టి నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. థియేటర్లలో అద్భుతమైన రెస్పాన్స్ రాబట్టుకున్న ఈ సినిమా ఇక ఓటీటీలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది.భూల్ భూలైయా–3 పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. డిసెంబర్ 27న రూహ్ బాబా, మంజులిక వార్‌ను చూసేందుకు రెడీగా ఉండండి అంటూ మేకర్స్ వీడియో షేర్ చేశారు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ఇండియా బాక్సాఫీస్ వద్ద రూ.280 కోట్లు వసూళ్లు చేసింది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. మాధురీ దీక్షిత్ కీలక పాత్రలో నటించింది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.2007లో ప్రియదర్శన్ డైరెక్షన్‌లో వచ్చిన ఫస్ట్ పార్ట్‌లో అక్షయ్‌కుమార్, విద్యాబాలన్ లీడ్ రోల్స్‌లో నటించారు. ఫస్ట్ పార్టుతో పాటు సీక్వెల్ కూడా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది.

# స్క్రిప్ట్‌లో మార్పులు.. మరోసారి తెరపైకి పూరీ జగన్నాథ్, చిరంజీవి మూవీ..!



మూవీ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లపై సూపర్ క్యూరియాసిటీ ఉంటుందని తెలిసిందే. అలాంటి వాటిలో టాప్‌లో ఉంటుంది చిరంజీవి – పూరీజగన్నాథ్ కాంబో. మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా వర్కవుట్ కావడం లేదని ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.ఈ ఇద్దరి కలయికలో సినిమా గురించి వెయిట్ చేస్తున్న వారి కోసం గాడ్ ఫాదర్ సినిమాతో కొంత ఊరట లభించింది. చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన గాడ్ ఫాదర్‌లో పూరీ జగన్నాథ్ కీలక పాత్రలో నటించాడు. ఈ ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయి. కాగా చాలా రోజులకు చిరు–పూరీ సినిమా వార్త మరోసారి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.

పూరీ ఆటోజానీ స్క్రిప్ట్‌ను చిరంజీవికి వినిపించగా.. సెకండాఫ్ విషయంలో హోల్డింగ్‌లో పెట్టాడని వార్తలు వచ్చాయని తెలిసిందే. తాజాగా మరోసారి దీనికి సంబంధించిన వార్త తెరపైకి వచ్చింది. పూరీ మరోసారి ఈ కథలో అవసరమైన మార్పులు చేశాడట. అంతేకాదు చిరంజీవి కొత్త వెర్షన్‌ను చెప్పబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. చిరంజీవి ప్రస్తుతం మల్లిడి వశిష్ఠ, శ్రీకాంత్ ఓదెల లాంటి యంగ్ డైరెక్టర్లతో పనిచేస్తుండగా.. మరి పూరీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా..? అనేది ఆసక్తికరంగా మారింది.

# నటుడు ఆదిత్య ఓం ఔదార్యం.. గిరిజన గ్రామానికి తాగునీరు



మూవీ న్యూస్ ,26 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని యాక్టర్ ఆదిత్య ఓం . లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈ నటుడు గతేడాది నాతో నేను సినిమాలో కీలక పాత్రలో కనిపించాడు. ఈ ఏడాది పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. ఆదిత్య ఓం ప్రస్తుతం బంధీ సినిమాలో నటిస్తున్నాడు. ఓ వైపు నటిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు ఆదిత్య ఓం.ఆదిత్య ఓం తెలంగాణలోని గిరిజన గ్రామం చెరుపల్లిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చి తన గొప్ప మనసు చాటుకున్నాడు. కలుషితమైన నీటి ద్వారా సంక్రమించే వ్యాధులతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని.. చెరుపల్లి, ఇరుగు పొరుగుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఈ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి సంక్రాంతి పండుగ సందర్భంగా ఆ ఊరి జనాలకు అందించే దిశగా ముందుకెళ్తున్నాడు. ఈ ప్లాంట్ ద్వారా వచ్చే సురక్షితమైన నీటితో అనారోగ్య సమస్యలు దూరం కానున్నాయి. ఈ నేపథ్యంలో చెరుపల్లి గ్రామస్తులు ఆదిత్య ఓంకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com